ప్రయాణికుల సౌకర్యమే ప్రభుత్వ లక్ష్యం

-చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వెల్లడి

చేవెళ్ళ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

చేవెళ్ల పరిసరప్రాంత ప్రయాణికుల సౌకర్యం కోసమే ప్రభుత్వం నూతనంగా బస్‌స్టాండ్‌ను ఏర్పాటు చేసిందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ళలో 6కోట్లరూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన మోడ్రన్‌బస్టాండ్‌ను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ చేవెళ్లలో నూతనంగా 18నెలల కాలంలో పూర్తి చేసుకుందన్నారు. హెచ్‌డిఎ 6కోట్లరూపాయల నిధులను మంజూరుచేసిందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంచి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నిసౌకర్యాలతో ఏర్పాటుచేసిన బస్‌స్టాండ్‌లో 10ప్లాట్‌ఫాంలు, రోజుకు 130బస్‌లు తిరుగుతాయన్నారు. కొడంగల్, తాండూరు, వికారాబాద్, హైదరాబాద్, షాద్‌నగర్‌తోపాటు తదితరప్రాంతాలప్రజలు మహాలక్ష్మీపథకంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడలేనివిధంగా మోడ్రన్ బస్‌స్టాండ్‌ను నిర్మించామన్నారు.

అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాల పంపిణీ

-రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

అర్హులైన నిరుపేదలకు సంక్షేమపథకాలను రాష్ట్రప్రభుత్వం అందిస్తుందని రాష్ట్రప్రభుత్వ చీఫ్‌విప్ డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా కీసర మండలంలోని చీర్యాలలో ఇందిరమ్మ ఇళ్లపత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి ఇందిరమ్మ ఇళ్లను, పత్రాలను లబ్దిదారులకు అందజేశారు. ఈసందర్భంగ జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులైన 71మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లను,పత్రాలను అందజేశామని, అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు అందనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరుగ్యారంటీ పథకాలను దశలవారీగ అమలుచేయటం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కాలనీల్లో మంచినీటిసౌకర్యం, మౌలికవసతులు, సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. రైతులకు రెండులక్షల రుణమాణీ చేసిందని, ఎకరాకు ఆరువేలరూపాయల చొప్పున రైతుభరోసా అందిస్తున్నట్లు తెలిపారు. రేషన్‌కార్డుల పంపిణీప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యపై సిఎంకి ఫిర్యాదు

చేవెళ్ళ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యపై సిఎం రెవంత్‌రెడ్డికి చేవెళ్ల నియోజకవర్గంకు చెందిన పలువురునేతలు ఫిర్యాదుచేసినట్లు తెలిసింది. బుధవారం సిఎం రేవంత్ రెడ్డిని తన నివాసంలో చేవెళ్లకుచెందిన పలువురు నేతలు కలసి ఎమ్మెల్యే కాలే యాదయ్య ఒంటెద్దు పోకడలకు పోతున్నాడని, చేవెళ్ల కాంగ్రెస్‌పార్టీలో రెండు గ్రూపులుగా సాగుతున్నట్లు సిఎంకు ఫిర్యాదుచేసినట్లు విశ్వసనీయ సమాచారం తెలిసింది.బుధవారం చేవెళ్లలో నూతనంగానిర్మించిన బస్‌స్టాండ్ ప్రారంభోత్సవ సమాచారం సైతం తమకు తెలుపలేదని, ప్రభుత్వ కార్యక్రమాల సమాచారంను కూడ తెలుపడంలేదని ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. చేవెళ్లలో పార్టీ కోసం పనిచేసిన తమను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పట్టించుకోవడంలేదని, తమసమస్యను పరిష్కరించి పార్టీని కాపాడాలని సిఎంను పలువురునేతలు కోరినట్లు తెలిసింది. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఒంటెద్దుపోకడలు సాగించడం మూలంగా కాంగ్రెస్ పార్టీలో రెండు గ్రూపులు నడుస్తున్నాయని చేవెళ్ల నేతలు సిఎం రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

నేడు లగచర్ల రైతులతో కలెక్టర్ సమావేశం

దుద్యాల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

దుద్యాల్‌మండలంలో ఏర్పాటుచేయదలచిన మల్టిపర్పస్ ఇండస్ట్రియల్ కారిడార్ కొరకు భూసేకరణకు సంబంధించి లగచర్లరైతులతో నేడు కలెక్టర్ సమావేశం ఏర్పాటుచేయనున్నట్లు తహసిల్దార్ కిషన్‌నాయక్ తెలిపారు. గ్రామశివారులోని సర్వే నం.102,117,120,121లో మొత్తం విస్తీర్ణం 110.32 ఉన్న లావుని పట్టదారులకు, జిల్లాస్థాయిలో నోగోషియేషన్ కమిటీ గురువారం మధ్యాహ్నం 1.30గంటలకు కలెక్టర్ కార్యాలయము సమావేశమందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. లగచర్ల గ్రామశివారులోని సర్వే నం.102,117,120,121 ఎకరాలవిస్తీర్ణం, 110.32లావుని పట్టాదారులు రైతులు హాజరు కావాల్సిందిగా తెలిపారు.

సహకార సంఘాల కాలపరిమితిని పెంచండి

-సిఎంను కోరిన 57మంది పిఎసిఎస్ చైర్మన్లు

ప్రభుత్వాని విజ్ఞప్తి చేస్తున్న పిఎసిఎస్ చైర్మన్లు

శంషాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గ పదవీ కాలము పొడిగించాలని చైర్మన్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘముల పాలకవర్గములకు అధ్యక్షులుగా గత ఐదుసంవత్సరాలుగా సేవలు అందిస్తూ రైతుల ఆర్థిక అభివృద్ధితోపాటు వారి సంక్షేమమునకు విరివిగా కృషి చేశామని తెలిపారు. రైతన్నలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి ఇంకను కొనసాగవలసి ఉన్నందున పాలకవర్గం సమయాన్ని మరింత పొడిగించాలని వారు కోరారు. మాపదవీకాలము పూర్తికావలసి ఉన్నందున రైతుల శ్రేయస్సును వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రప్రభుత్వ పథకములను వెంటనే అమలు చేయుటకు మాపదవీకాలంను పొడగించవలసిందిగా వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతుల కోసం అహర్నిశలు మేము కష్టపడి మాశక్తిమేరకు కృషి చేసి రాష్ట్రప్రభుత్వం అందించేహామీలను రైతులకు అందించేదిశగా పనిచేస్తామని డిసిసిబి డైరెక్టర్ బోర్కుంట సతీష్ ఓప్రకటనలో తెలిపారు.

పదవరోజుకు చేరిన భూదాన్ రైతులధర్నా

మద్దతు తెలిపిన సిపిఐ నేతలు

రైతులనుద్దేశించి మాట్లాడుతున్న సిపిఐ మండల నేత గడ్డం జంగయ్య

నందిగామ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

మండలకేంద్రమైన నందిగామ అంబేద్కర్‌చౌరస్తా వద్ద కొనసాగుతున్న భూదాన్ బాధితరైతులధర్నా పదవరోజుకు చేరుకుంది. బుధవారం సిపిఐ పార్టీకి చెందిన పానుగంటి పర్వతాలు, పాలమాకుల జంగయ్య, గడ్డం జంగయ్యలు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐపార్టీ నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపడానికే పుట్టిందని పేర్కొన్నారు. భూదాన్ బాధిత రైతులకు న్యాయం జరిగే వరకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో భూదాన్ బాధితరైతులు అల్వాల వెంకటయ్య, కావలి శ్రీనివాస్, తుప్పుడు పోచమ్మ, తదితరులున్నారు.

కాంగ్రెస్‌పార్టీ నుంచి బిఆర్ఎస్‌లో చేరికలు

కొడంగల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

కొడంగల్ మండలంలోని చిన్ననందిగామ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్‌పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం కొడంగల్‌లో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో చిన్ననందిగామ గ్రామానికి చెందిన గ్రామ బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు తలారి మల్లేష్ ఆధ్వర్యంలో 30మంది బిఆర్ఎస్‌పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి బిఆర్ఎస్‌కండువాలతో పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్‌పార్టీలో చేరినవారిలో మజీ ఎంపిటిసి తలారి సాయప్ప, విజయ్‌కుమార్, ఎల్ఐసీ విజయ్‌కుమార్, తలారీ సురేష్, భీమయ్య, మజీద్, అంజప్ప, యాదప్ప, నరేష్, భారతప్ప, ఆశప్ప, నరసప్ప, పెద్ద సయాప్పలతో పాటు 30మంది బిఆర్ఎస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మధుసుదన్‌యాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, భీములు ఉన్నారు.

భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

షాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

భూనిర్వాసితులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు నీరటి ఆంజనేయులు డిమాండ్‌చేశారు. ఇందిరాపార్కు వద్ద జరుగుతున్న ధర్నాలో నీరటి ఆంజనేయులు పాల్గొని మాట్లాడారు. చందనవెల్లి, హైతాబాద్, మంచన్ పల్లి, సీతారామపురం, షాబాద్ మండలంలోని భూనిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం అన్ని వసతులు కల్పించాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బలవంతంగా లాక్కున్న భూములకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నష్టపరిహారం చెల్లిస్తామని సభల్లో చెప్పిన కాంగ్రెస్ నేతలు అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు న్యాయం చేయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం న్యాయం చేయని పక్షంలో భూ నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి సెక్రటేరియట్ అసెంబ్లీలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రెడ్డయ్య, నర్సింలు, సుభద్రారెడ్డి, పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ ప్రతీక్‌జైన్

-భక్తులకు ఇబ్బందులు కలగరాదు..

-మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాటు చేయాలి

దుద్యాల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పోలేపల్లి ఎల్లమ్మ దేవాలయంలో జాతర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రతాక్‌జైన్ బుధవారం పరిశీలించారు. ఆలయ ఈవో రాజేందర్‌రెడ్డి, చైర్మన్ జయరాములు మాట్లాడుతూ ఈనెల 20నుండి 24వరకు ఎల్లమ్మ జాతర ఉత్సవాలు జరగనున్నట్లు వివరించారు. ఇక్కడి పరిస్థితులను పూర్తిస్థాయిలో కలెక్టర్‌కు వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతర ఉత్సవాలకు వివిధరాష్ట్రాలనుండి వివిధ ప్రాంతాలనుండి భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్నిసౌకర్యాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి అన్నారు. ఇక్కడికి వచ్చే భక్తులకు త్రాగునీటి సమస్య ఏర్పడకుండా అక్కడక్కడ వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలనుండి భక్తులు లక్షల సంఖ్యలో వస్తారని అందుకు తగ్గట్టుగా సౌకర్యాలు ఉండాలన్నారు. ఇక్కడికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కార్యవర్గ కమిటీ పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, పరిగి డిఎస్పి శ్రీనివాస్, సిఐ శ్రీధర్ రెడ్డి, ఎస్ఐ యాదగిరి, ఆర్ఐ నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు.



ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

సోమశిలలో లీడర్ డెవలప్‌మెంట్ మిషన్ క్యాడర్ క్యాంపు

-హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు

-తరలిన షాద్‌నగర్ కాంగ్రెస్‌నాయకులు

క్యాంపులో పాల్గొన్న షాద్‌నగర్ కాంగ్రెస్ నాయకులు

షాద్‌నగర్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

ఎఐసిసి పిలుపుమేరకు తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ సోమశిలలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన లీడర్ డెవలప్‌మెంట్ మిషన్ క్యాడర్ క్యాంపు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర పర్యాటకశాఖమంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. అదేవిధంగా ఆదివాసి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు శివాజీరావుమోగేజీ, తెలంగాణరాష్ట్ర అధ్యక్షుడు ట్రైకార్ చైర్మన్ బెల్లయ్యనాయక్, ఆల్ ఇండియా ట్రైనర్ రాహుల్‌బాల్‌జీ తదితరులు హాజరయ్యారు.

ఈకార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నుండి ఆదివాసి గిరిజన కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ శ్రీనునాయక్ ఆధ్వర్యంలో పలువురు గిరిజన నాయకులు హాజరయ్యారు. ఈక్యాంపు మూడురోజులుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారతరాజ్యాంగంపై, ఆది వాసీ చట్టాలపైన, రాజకీయ వ్యవస్థల గురించి ఈక్యాంపు నేర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమానికి కొందుర్గుమండల అధ్యక్షుడు జర్పుల శ్రీనునాయక్, జైపాల్‌నాయక్, వినోద్‌నాయక్, కళ్యాణ్‌నాయక్, రవినాయక్, రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.

కీసరగుట్టలో ట్రస్ట్ బోర్డు సభ్యుల ప్రమాణస్వీకారం

-పాల్గొన్న రాష్ట్రప్రభుత్వ చీఫ్‌విప్ డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

కీసరగుట్ట శ్రీరామలింగేశ్వరస్వామి ట్రస్ట్ బోర్డు పాలకవర్గం సభ్యులుగా పలువురు ప్రమాణస్వీకారం చేశారు. బుధవారం రాష్ట్రప్రభుత్వ చీఫ్‌విప్ డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి ముందుగా కీసరగుట్ట శ్రీరామలింగేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆతరువాత ట్రస్ట్ బోర్డు పాలకవర్గం కమిటీ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రమాణస్వీకారం చేసినవారిలో కమిటీ సభ్యులుగా టి.నారాయణశర్మ (చైర్మన్), సభ్యులుగా ఎన్.మధుసూదన్‌రెడ్డి, కె.కృష్ణారెడ్డి, పి.రాజు, ఆర్.ప్రవీణ్‌కుమార్, ఎం. ముత్యాలు, డి.దుర్గప్రసాద్‌గౌడ్, ఎస్.అమరేందర్, ఎన్.కుమార్, కె.రాజిరెడ్డి, ఎస్.అనిత, ఆర్.శంకరయ్య, జె.సాయిలు, పి.ప్రభాకర్‌గౌడ్‌లు, అర్చకులుగా ఎస్.వి.బాల్‌రామ్‌శర్మ ఎక్స్‌అఫిషిమెంబర్‌గా ప్రమాణస్వీకారం చేశారు. దేవదాయ ధర్మాదాయశాఖ సంబంధిత అధికారి విచ్చేసి వారి చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈనెల 26వ తేదీన కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు జరుగనున్నందున లక్షలాదిమంది భక్తులు పాల్గొననున్నందున అధికారులు అన్ని ఏర్పాట్లుచేయాలని, కమిటీవారు కూడ ఏర్పాట్లు చూడాలన్నారు. భక్తుల కోసం అన్ని సౌకర్యాలు కల్పించటానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండ అన్నీ పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు ఎస్. హరివర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.నర్సింలుయాదవ్, పలువురు అధికారులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

శ్రీరామలింగేశ్వరస్వామి ట్రస్ట్ బోర్డుసభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రప్రభుత్వ చీఫ్‌విప్ డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి

యువత వ్యాపార రంగంలో రాణించాలి

-హోటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



హోటల్ గోదావరిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్

షాద్‌నగర్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

నేటియువత అన్నిరంగాలతోపాటు వ్యాపారరంగంలోసైతం రాణించాలని తెలంగాణరాష్ట్ర ప్రభుత్వరంగసంస్థల చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.

బుధవారం షాద్‌నగర్ బైపాస్‌కేశంపేటరోడ్డులో ఏర్పాటు చేసిన గోదావరి రెస్టారెంట్‌ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. అనంతరం రెస్టారెంట్ నిర్వాహకులు తిరుపతియాదవ్, లక్కాకుల రమేష్ లతోకలిసి ప్రత్యేకపూజలుచేసి రెస్టారెంట్‌లో మొదటిబోణీచేసి యాజమా న్యానికి గలగలపారే గోదారిలా శుభంకలగాలని ఆశీర్వదించారు. అదేవిధంగా స్థానిక జర్నస్టులు ఎం.డి.ఖాజాపాష (కెపి), మెయిన్‌స్ట్రీమ్ అధ్యక్షుడు సత్యనారాయణ, నరసింహ్మారెడ్డి, మల్లేష్, నరేష్, రంగనాథ్, సురేష్, తదితరులు హాజరైన యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వెంకట్‌రాంరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, సీనియర్ నాయ కులు బాల్‌రాజ్‌గౌడ్, దంగు శ్రీను, ముబారక్, నడికుడ యాదగిరి యాదవ్, బెంది దుశ్యంత్‌రెడ్డి, విశ్వం, బస్వం, కొంకళ్ల చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహరాజ్ ఉత్సవాలకు సిఎంకి ఆహ్వానం

బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని అయన నివాసంలో మండల గిరిజననాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సేవాలాల్‌మహరాజ్ ఉత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. గిరిజనుల ఆరాధ్య దైవం మహవీర్ సంత్‌శ్రీసేవాలాల్‌మహరాజ్ జయంతిసందర్భంగా ఉత్సవాలకు సిఎం, ముఖ్యనాయకులను ఆహ్వానించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ యువనాయకులు సంతోష్‌నాయక్, రవినాయక్, సేవాలాల్ ఉత్సవకమిటీ అధ్యక్షులుశివ చావన్, భానునాయక్, శంకర్‌నాయక్, రెడ్యానాయక్, రాములునాయక్, లక్ష్మణ్‌నాయక్, రాంచందర్‌నాయక్ పాల్గొన్నారు.

వైద్యసేవలను మరింత అభివృద్ధి చేయాలి

-రంగారెడ్డిజిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు

వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న జిల్లావైద్యశాఖాధికారి డా.వెంకటేశ్వరరావు

షాద్‌నగర్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

గ్రామీణస్థాయిలో వైద్యసేవలను సిబ్బంది మరింత అభివృద్ధి చేసేదిశగా పనిచేయాలని రంగారెడ్డిజిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ బి.వెంకటేశ్వరరావు ఆదేశించారు. షాద్‌నగర్ నియోజకవర్గం కొత్తూరుమండలం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంపరిధిలోని ఎస్‌బిపల్లి సబ్‌సెంటర్‌ను బుధవారం జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు ఆకస్మిక తనిఖీచేశారు. అదే విధంగా జాతీయ నాణ్యతప్రమాణాలసంస్థల వర్చువల్ సమీక్షలోభాగంగా స్థానిక వైద్యసిబ్బందితో డాక్టర్ షకీలా, డాక్టర్ సీజన్‌షా పలుప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. సోమవారం యువ క్లినిక్, మంగళవారం పిఎస్సీ క్లినిక్, శుక్రవారం ఫ్రైడే డ్రైడే, శనివారం పిల్లల టీకాలకార్యక్రమాలను సమీక్షిస్తూ ఈసబ్‌సెంటర్‌లో పని చేస్తున్న ఎంఎల్‌హెచ్‌పి విద్యాధికారి డాక్టర్ బి.రామ్‌నాయక్, ఏఎన్ఎం దుర్గా, సుజాత, ఆశలతో మాట్లాడారు. కార్యక్రమంలో టీం కన్సల్టెంట్ వినయ్, జిల్లా టీం కన్సల్టెంట్ రాము, జిల్లా డిపిఎంవో అక్రమ్, డివిజన్ హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, సిహెచ్‌వో నాగేష్, హెల్త్ సూపర్‌వైజర్ అనసూయ, ఫార్మసిస్ట్ శ్రీనివాస్ రెడ్డి, ల్యాబ్‌టెక్నీషియన్ శివకుమార్,డిఈవో నీరజన, ఏఎన్ఎంలు దుర్గా, సుజాత, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల దినోత్సవానికి అందరూ హజరుకావాలి

దోమ, పిబ్రవరి 12, ప్రభాతవార్త:

ఈనెల 14న శుక్రవారం నాడు సిఆర్‌పిఎఫ్ అమరవీరుల దినోత్సవం జరుపనున్నట్లు వికారాబాద్‌జిల్లా సిఆర్‌పిఎఫ్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు లింగమయ్య, ఉపాధ్యక్షులు రాకొండగురునాథ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 14.02.2019 సంవత్సరములో జమ్ముకాశ్మీర్ పుల్వామాలో ఉగ్రవాదదాడిలో పిఆర్‌పిఎఫ్‌జవాన్లు అమరులైన సందర్భముగా జవాన్లకు శ్రద్ధాంజలి కార్యక్రమము ప్రతి సంవత్సరములాగే ఈ సంవత్సరముకూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దోమమండలం దాదాపూర్‌గ్రామములోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో కార్యక్రమము చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

నారపల్లి ప్రభుత్వ అసైన్డ్‌భూమిలో అక్రమ నిర్మాణాలను తొలగించిన రెవెన్యూ అధికారులు

ప్రభుత్వ అసైన్డ్‌భూమిలో నిర్మించిన గదిని పాక్షికంగా కూల్చివేత

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

పోచారం మున్సిపల్ నారపల్లి ప్రభుత్వ అసైన్డ్‌భూమిలో కొందరు అక్రమార్కులు ప్రవేశించి నిర్మాణాలు చేపట్టగా కొన్నింటిని తొలగించినట్లు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సాయిరాం తెలిపారు. మున్సిపల్ నారపల్లి మందాడి సురేందర్‌రెడ్డి వీకర్‌సెక్షన్ కాలనీ అనుకుని ఉన్న ప్రభుత్వ అసైన్డ్‌ల్యాండ్ సర్వేనెంబరు 56లో కొందరు వ్యక్తులు ప్లాట్లుగా మార్చిడి చేసి చిన్న చిన్న గదులు నిర్మిస్తు అక్రమణలకు పాల్పడుతున్నారని సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు ఆర్ఐ సాయిరాం జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డిలు సిబ్బందితో వెళ్లి అక్రమార్కులను హెచ్చరించినట్లు తెలిపారు. ఒకటి అర గదులను పాక్షికంగా కూల్చివేసినట్లు జూనియర్ అసిస్టెంటు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అక్రమార్కులు పెద్దఎత్తున నిర్మాణస్థలికి రావడంతో బందోబస్తు లేనికారణంగా అక్కడి నుండి వచ్చినట్లు తెలిపారు. ఈ విషయమై తహసీల్దార్‌కు రిపోర్టు ఇవ్వనున్నట్లు తెలిపారు. అక్కడి భూముల్లో జోరుగానే నిర్మాణాలు సాగుతున్నాయని రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. ఈ విషయమై తహసీల్దార్‌ను వివరణ కోరకు ఫోన్‌లో సంప్రదించినా స్పందన లేక పోవడంతో మండల తాహసీల్దార్ కార్యాలయానికి వెళ్లిన తాహసీల్దార్ అందుబాటులో లేరని అధికారులు తెలిపారు.

జోరుగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు

అనుమతులు లేకుండా కొనసాగుతున్న అక్రమ భవననిర్మాణాలు

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

పోచారం మున్సిపల్ పరిధిలోని పలు గ్రామాల్లో జోరుగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. మున్సిపల్ పరిధిలోని చౌదరిగూడ పంచాయతీ ఇటీవల పోచారం మున్సిపల్‌లో విలీనం కాగా కొంత కాలంగా అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. చౌదరిగూడ వెంకటాద్రి టౌన్‌షిప్‌లో ప్రధాన రోడ్డులో గతంలో జి ప్లస్ టూ ఉన్న భవనంలో అదనంగా మూడు అంతస్తుల భవంతి దాదాపు రెండు వేల గజాల స్థలంలో జరుగుతుంది. మూడు అంతస్తులు ఉన్న పాత భవనంపైన మరో మూడు అంతస్తుల నిర్మాణం కొనసాగుతోంది. అక్రమ నిర్మాణలపై మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌ను సంప్రదించగా స్పందన కరువైంది. టీపీవోను వివరణ అడిగితే అక్రమ నిర్మాణాల వివరాలు వెల్లడించకుండా వ్యవహరించడం పట్ల మున్సిపల్ అధికారుల తీరుపట్ల సర్వత్రా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్‌కు రావాల్సిన ఆదాయం రాకుండా బిల్టర్లు మున్సిపల్‌లో జోరుగా నిర్మాణాలు సాగిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. మున్సిపల్‌లో అధికారుల తీరుతో అక్రమ నిర్మాణాలకు అంతేలేకుండా పోతుందని స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నార

మంచినీటి సమస్య పరిష్కరించాలి : సంతోషిరెడ్డి

- అధికారులతో కలిసి కాలనీల్లో పర్యటించిన కార్పొరేటర్

హైదర్షాకోట్‌లోని మాధవీనగర్‌లో మంచీనటి సమస్యను పరిష్కరించాలని జలమండలి జీఎం మహేందర్ నాయక్‌ను కోరుతున్న మాజీ కార్పొరేటర్ సంతోషిరెడ్డి.

నార్సింగి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ హైదర్షాకోట్‌లోని పలు కాలనీల్లో మంచినీటి సమస్యను పరిష్కరించాలని మాజీ కార్పొరేటర్ సంతోషి రాజిరెడ్డి జల మండలి అధికారులతో కలిసి పర్యటించింది. బుధవారం జల మండలి జీఎం మహేందర్ నాయక్‌తో కలిసి పలు కాలనీల్లో తిరిగారు. ఈ సందర్భంగా స్థానికులు మా ప్రాంతంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని, వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే వచ్చే మూడు నెలలు ఎలా ఉండాలని, కనీసం వారానికి రెండు రోజులైనా మంచినీటిని సరఫరా చేయాలని కోరారు. అనంతరం సంతోషిరెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో వేసవిలో సైతం వారానికి మూడు రోజుల పాటు మంచినీటిని సరఫరా చేయించామని, తొలిసారిగా ఇప్పుడు నీటి సమస్య పెరుగుతుందని పేర్కొన్నారు. నీటి సమస్య పరిష్కారం కోసం జల మండలి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, పై నుంచి నీటి క్వాంటిటీని పెంచుకొని సరఫరా చేస్తేనే ప్రజలకు నీటి సమస్య తీరుతుందని, లేదంటే ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుందని మాజీ కార్పొరేటర్ సంతోషిరెడ్డి పేర్కొన్నారు. అనంతరం జల మండలి జీఎం మహేందర్ నాయక్ మాట్లాడుతూ ఈ వేసవిలో నీటి ఎద్దడి రాకుండా జల మండలి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ప్రణాలికబద్ధంగా నీటిని సరఫరా చేసే ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

మందకృష్ణ మాదిగకు శుభాకాంక్షలు తెలిపిన ఖానాపూర్ వాసులు

ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న ఖానాపూర్ ఎమ్మార్పీఎస్ నాయకుల దృశ్యం

నార్సింగి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : మాదిగల ఆశాజ్యోతి, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు గండిపేట మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం కలిసి పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.గణేష్, ఖానాపూర్ అధ్యక్షులు పెద్దపులి శంకర్, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపులి కిషన్‌లు మాట్లాడుతూ తరతరాలుగా మాదిగలకు జరుగుతున్న అన్యాయం ఆగిపోవాలంటే, మాదిగలు విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో రాణించాలంటే రిజర్వేషన్లు ఒక్కటే మార్గమని మూడున్నర దశాబ్దాలుగా అలుపెరుగని పోరాటం చేశారన్నారు. అనేనకమంది సీఎంలు, పిఎంలను, రాజకీయ పార్టీల అధ్యక్షులను కలిసి మాదిగలకు జరుగుతున్న అన్యాయంను సరి చేసేందుకు రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారని తెలిపారు. చివరకు అంతిమంగా అనుకున్నది సాధించారని, అలాగే పద్మశ్రీ అవార్డును పొందిన సందర్భంగా మందకృష్ణ మాదిగను కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపామన్నారు. మాదిగల జాతిరత్నం మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ రావడం చాలా సంతోషంను కలిగిస్తుందని పేర్కొన్నారు. మందకృష్ణకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో దేవదాస్, రాజేష్, బిక్షపతి, గోపాల్, రవీందర్, కృష్ణ, పోచయ్య ఉన్నారు.

లక్ష్మీగణపతి దేవాలయంలో మహాశివరాత్రి ఏర్పాట్లు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:

ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో శ్రీ లక్ష్మీగణపతి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయం చైర్మన్ నర్సింగరావు, ఈవో లక్ష్మారెడ్డి వివరించారు. ఈ పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని దేవాలయాలన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దడంతో పాటు నీటితో ఆలయాన్ని శుభ్రం చేసే పనిలో పడ్డారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని 26న ఉదయం ఐదు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు ఏకవారరుద్రాభిషేక మహోత్సవాలు, ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు స్వర్ణపుష్పార్చనలు, సాయంత్రం ఆరు గంటలకు ఉమా మహేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నులపండువగా జరుగుతుందన్నారు. అదే రోజు రాత్రి తొమ్మిది గంటల నుంచి మహాన్యాసపూర్వక రుద్రాభిషేక మహోత్సవాలను నిర్వహిస్తామన్నారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని శ్రీ క్షీరలింగేశ్వరస్వామి వారి దర్శించుకుని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

సకాలంలో ఆస్తి పన్ను వసూలు చేయాలి : డిసి

అత్తాపూర్ ఫిబ్రవరి12,ప్రభాతవార్త : ఆస్తి పన్ను సకాలంలో వసూలు చేయాలని రాజేంద్రనగర్ సర్కిల్ డిసి రవి కుమార్ పేర్కొన్నారు. బుధవారం సర్కిల్ కార్యాలయంలో ఆస్తి పన్ను వసూల్‌పై అధికారులత సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిసి మాట్లాడుతూ..... కార్యాచరణ ప్రకారం ముందుకెళ్లాలని ఆస్తిపన్ను వసూళ్లు పెంచాలని ,టీంల వారీగా ఉదయాన్నే సమయానికి క్షేత్రస్థాయికి చేరుకోవాలన్నారు. పన్ను వసూళ్లు వేగంగా విజయవంతంగా పూర్తి చేయాలంటే రోజువారి లక్ష్యం మేరకు పన్నులు వసూళ్లు చేయాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో యువతి దుర్మరణం..

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో యువతి దుర్మరణం చెందిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మమత (17) ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ కుటుంబ సభ్యులతో కలిసి మూసాపేట్ జనతా నగర్‌లో నివాసం ఉంటుంది. కాగ మంగళవారం మమత తన స్నేహితుడు నరేష్‌తో కలిసి టూవీలర్‌పై ముసాపేట్ నుండి కూకట్‌పల్లి వైపు వెళ్తుండగా మూసాపేట్ మెట్రో స్టేషన్ దగ్గరలో గుర్తు తెలియని వాహనం బైక్‌ను ఢీకొట్టింది. దీంతో మమత, నరేష్ ఇద్దరికి స్వల్ప గాయాలతో రోడ్డుపై పడ్డారు. అనంతరం వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించగా మమత చికిత్స పొందుతూ మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈమేరకు మమత తల్లి ఎన్.కుమారి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

చాచా నెహ్రూ స్టేడియంలో జరిగిన న్యాయవాదుల క్రికెట్ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు విఎస్ఎస్ శిరీష, జి.శిల్ప, పి.సుమలత, పి.హంసదుర్గా, రాధిక, ఎస్.ధనమ్మ తదితరులు

దోమలు, వీధి కుక్కల సమస్యను పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

నార్సింగి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో దోమలు, వీధి కుక్కల సమస్యను పరిష్కరించాలని బిఆర్ఎస్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు కమీషనర్ శరత్‌చంద్రకు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని, సాయంత్రం ఆరు గంటలకు ఇళ్ల ముందు ఎవరైనా మాట్లాడుతున్నా వారి నోట్లోకి వెళ్లిపోతున్నాయని వివరించారు. వందలాది దోమలు ఇళ్లల్లోకి చొరబడి ప్రజలను నిద్రపోనివ్వడం లేదని, విష జ్వరాలతో ప్రజలను వణికిస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే వీధి కుక్కలు సైతం ప్రజలను భయపెడుతున్నాయని తెలిపారు. నడుచుకుంటూ వెళ్తున్నా, సైకిళ్లు, ద్విచక్రవహనాలపై వెళ్తున్న ప్రజలను లక్ష్యంగా చేసుకొని వీధి కుక్కలు కరుస్తున్నాయని, ప్రజల రక్తంను కళ్ల చూస్తున్నాయని పేర్కొన్నారు. సకాలంలో ర్యాబీస్ టీకాలు కూడా అందక కుక్కల కాటుకు గురైన ప్రజలు భయాందోళన చెందుతున్నారన్నారు. ర్యాబీస్ టీకా కోసం హైదరాబాద్‌లోని నారాయణగూడకు వెళ్లాల్సి వస్తుందన్నారు. అలాగే పాడైపోయిన

బండ్లగూడ కార్పొరేషన్‌లో దోమలు, కుక్కల సమస్యను పరిష్కరించాలని కోరుతూ కమీషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న బిఆర్ఎస్ అధ్యక్షులు నాగరాజు.

హైమాస్ట్ లైట్లకు వెంటనే మరమ్మత్తులు చేయించాలని, ప్రభుత్వ స్థలాలు, పార్కు స్థలాలను కాపాడాలని కమీషనర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో కోరినట్లు నాగరాజు వివరించారు. వినతిపత్రంను చదివిన కమీషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ వీలైనంత త్వరగా దోమలు, వీధి కుక్కల సమస్యను పరిష్కరిస్తామని హమీనిచ్చారని నాగరాజు తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బిఆర్ఎస్ నాయకులు రాముడు యాదవ్, చందుగౌడ్, రవికుమార్, చంద్రారావ్, శాంతి నాయక్, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సబ్సిడీ కోతలు

-రాజ్యసభ సభ్యుడు, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి శివదాసన్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: పేదల సంక్షేమానికి సబ్సిడీలను కోత విధించి కార్పొరేట్ అధిపతులకు పన్నులను మినహాయింపు ఇచ్చారని, మధ్యతరగతి ప్రజలకు 12 లక్షల వరకు పన్ను మినహాయింపు ప్రచారం వట్టి మాటేనని రాజ్యసభ సభ్యులు, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి శివదాసన్, విక్రమ్ సింగ్ అన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య అధ్యక్షతన 'కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ గ్రామీణ పేదలపై ప్రభావం' అనే అంశంపై సెమినార్ జరిగింది. ముఖ్యఅతిథులుగా హాజరై శివదాసన్, విక్రమ్‌సింగ్ మాట్లాడుతూ నిత్యావసర సరుకులపై జిఎస్టి పన్నులు విధించి ముక్కు పిండి పేదల నుండి పనులు వసూలు చేస్తున్నారని, బడా కార్పొరేట్ యాజమాన్యాలకు పన్నులు మినహాయింపు ఇవ్వడంతో పాటు పారు బకాయిలు పేరుతో కోట్లాది రూపాయల బకాయిలను రద్దు చేశాంనని చేశారు. జీఎస్టీ పన్నుల నుండి నిత్యవసర సరుకులను మినహాయించాలని డిమాండ్ చేశారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచే గ్రామీణ ఉపాధి హామీ పనికి పెద్ద ఎత్తున నిధులు పెంచాలనే డిమాండ్ ను పట్టించుకోలేదన్నారు. పేదరికంలో అల్లాడుతున్న ప్రజలను ఆదుకోవడం కోసం ఎలాంటి చర్యలు ఈ బడ్జెట్లో లేవని, ఎల్పిజి ఉజ్వల

ప్రసంగిస్తున్న రాజ్యసభ సభ్యుడు, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి శివదాసన్

స్కీం నిధులు కోత విధించారని అన్నారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థుల స్కాలర్షిప్, సబ్ ప్లాన్ నిధులను వారి జనాభా ఆధారంగా కేటాయించలేదని పేర్కొన్నారు. క్రాప్ ఇన్సూరెన్స్ స్కీమ్ గురించి ఒక్క మాట కూడా చెప్పలేదని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పేదలకు కట్టించే ఇండ్ల స్లాబ్ ను పెంచాలనే డిమాండు ఉన్నాగాని బడ్జెట్లో ఒక్క పైసా కేటాయించలేదని అన్నారు. పట్టణ ప్రాంతాలకు గ్రామీణ ఉపాధి పనిని విస్తరింపచేయాలని అడుగుతున్న నిధులు కేటాయింపు లేదన్నారు. దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున బకాయిలను పెట్టిందని చెప్పారు. ఈ సెమినార్లో అఖిలభారత నాయకులు వి. వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే లాజరస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ప్రసాద్, బి పద్మ, రాళ్ల బండి శశిధర్, రాష్ట్ర కమిటీ సభ్యులు రవీందర్, జంగయ్య, మల్లేష్, డివైఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల సంక్షేమమే "1104 యూనియన్" ధ్యేయం

-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబు

హైదరాబాద్, ఫిబ్రవరి 12,ప్రభాతవార్త:

విద్యుత్ రంగ కార్మికులు, ఉద్యోగుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ కేంద్రంగా 75 సంవత్సరాల క్రితం ఏర్పాటు అయిన 1104 యూనియన్... నేటికీ అదే ఒరవడితో పనిచేస్తున్నదని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి సాయిబాబు తెలిపారు. ఈమేరకు బుధవారం ఖైరతాబాద్ మింట్ కాంపౌండ్ లోని రాష్ట్ర కార్యాలయంలో 1104 యూనియన్ ప్లాటినం జూబ్లీ వేడుకల సందర్భంగా ఆయన ప్రసంగించారు. 1950, ఫిబ్రవరి 12వ తేదీ నుంచి విజయవంతంగా యూనియన్ కార్యక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయని సాయిబాబు తెలిపారు. ప్లాటినం జూబ్లీ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా సబ్ స్టేషన్, మండల, డివిజన్, జిల్లా, ట్రాన్స్ కో, జెన్ కో స్థాయిలో ఘనంగా జరుగుతున్నాయని అన్నారు. తమ యూనియన్ ఏ రాజకీయ పార్టీకి కూడా అనుబంధంగా లేదని, కేవలం కార్మికులు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసమే యూనియన్ పనిచేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. మెజారిటీ యూని

యూనియన్ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న సాయిబాబు, వెంకటేశ్వర్లు తదితరులు

యన్ గా కార్మికుల మన్ననలను పొందుతున్న 1104 యూనియన్... భవిష్యత్తులోనూ ఇదేవిధంగా కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తెలిపారు. త్వరలో యూనియన్ ప్లాటినం జూబ్లీ వేడుకలను రాష్ట్ర ప్రముఖులను ఆహ్వానించి అత్యంత ఘనంగా నిర్వహిస్తామని ఈ వేడుకలకు రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు ఉద్యోగులు హాజరుకావాలని ఆయన కోరారు. ప్లాటినం జూబ్లీ వేడుకల సందర్భంగా పదవీ విరమణ పొందిన యూనియన్ నాయకులను సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర, డిస్కం, డివిజన్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పోలీసు కస్టడీకి మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్

-ప్రభాకర్ నేరాల చిట్టాపై విచారిస్తున్న గచ్చిబౌలి పోలీసులు

గచ్చిబౌలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

అరెస్టు చేసేందుకు వెళ్లిన పోలీసుల మీద కాల్పులు జరిపి సంచలనం సృష్టించిన మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్‌ను గచ్చిబౌలి పోలీసులు విచారణ కోసం కస్టడీకి తీసుకున్నారు. ప్రీజం పబ్ వద్ద జరిగిన కాల్పుల అనంతరం బత్తుల ప్రభాకర్‌ను మాదాపూర్ సిసిఎస్ పోలీసులు అరెస్టు చేసి గచ్చిబౌలి పోలీసులకు అప్పగించిన విషయం తెలిసిందే. ప్రీజం పబ్ వద్ద ప్రభాకర్ జరిపిన కాల్పుల్లో సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్ వెంకట్‌రెడ్డి గాయపడగా, గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకొని బత్తుల ప్రభాకర్‌ను రిమాండ్‌కు తరలించారు. కాగా బత్తుల ప్రభాకర్ మోస్ట్ వాంటెడ్ క్రిమినల్‌గా ఉండడం, ప్రభాకర్ చేసిన నేరాల చిట్టా మీద మరింత సమాచారం కోసం విచారించేందుకు గచ్చిబౌలి పోలీసులు వారం రోజుల కస్టడీకి కోర్టులో దరఖాస్తు చేశారు. పోలీసు కస్టడీ పిటీషన్ మీద స్పందించిన కోర్టు బత్తుల ప్రభాకర్‌ను మూడు రోజుల కస్టడీకి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో గచ్చిబౌలి పోలీసులు బుధవారం ప్రభాకర్‌ను సంగారెడ్డి జైలు నుంచి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. మూడు రోజుల విచారణలో భాగంగా మొదటి రోజు బత్తుల ప్రభాకర్‌ను గచ్చిబౌలి పోలీసులు గత రెండు, మూడేళ్ల కాలంలో చేసిన నేరాల మీద ఎక్కువగా ప్రశ్నించినట్లు తెలుస్తుంది. దీంతో పాటు ప్రీజం పబ్ వద్ద అరెస్టుకు ముందు పోలీసుల మీద జరిపిన కాల్పుల్లో ఉపయోగించిన ఫిస్తోళ్ల కొనుగోలు, అందుకు సహకరించిన వారి వివరాల సేకరణపై ఎక్కువగా పోలీసులు దృష్టి పెట్టినట్లు సమాచారం. కాగా పోలీసు విచారణలో బత్తుల ప్రభాకర్ తాను చేసినన నేరాల చిట్టాను పూసగుచ్చినట్లు వెల్లడిస్తూ పోలీసులకు సహకరిస్తున్నట్లు తెలుస్తుంది. విచారణలో భాగంగా తాను ఒక్కడినే చోరీలు ఎందుకు చేస్తానో ప్రభాకర్ వెల్లడించాడని, ఎవ్వరినైనా కలుపుకొని చోరీలు చేస్తే పోలీసులకు పట్టుబడే అవకాశం ఎక్కువగా ఉంటుందని, అందుకోసమే తాను ఒక్కడినే చోరీలు, దోపిడీలకు పాల్పడుతానని ప్రభాకర్ చెప్పినట్లు తెలుస్తుంది. మరోవైపు చోరీ చేసిన సొమ్ముతో ఫారిన్ మద్యం సేవించడం, జల్సాలు చేయడం, పబ్బులకు తిరగడం, ఖరీదైన కార్లు కొనుగోలు చేయడం చేసేవాడని, పోలీసులకు పట్టుబడకుండా తాను నివాసం ఉండే ఇళ్లు, తిరిగే కార్లు మొత్తం స్నేహితుల పేరు మీదే అద్దెకు తీసుకోవడం, కొనుగోలు చేయడం చేసే వాడని సమాచారం. తన నేరాల గురించి స్నేహితులకు సైతం తెలియకుండా ప్రభాకర్ జాగ్రత్త పడేవాడని, ఎవ్వరైనా స్నేహితుడికి విషయం తెలిస్తే భారీ మొత్తంలో డబ్బు ముట్టజెప్పి నోరు మూయించడంతో పాటు అక్కడి నుంచి బిచాణా ఎత్తివేసే వాడని విచారణలో పోలీసులకు తెలిపినట్లు సమాచారం. తాను నివాసం ఉంటున్న ఇంట్లో ఫర్నీచర్ మొత్తం నెలవారి అద్దెకు తీసుకువచ్చినట్లు ప్రభాకర్ వెల్లడించాడు. గత మూడేళ్లుగా బత్తుల ప్రభాకర్ ఇంజనీరింగ్ కళాశాలల్లో చేసిన చోరీలపై

పేద ప్రజలందరూ వైద్య సేవలు వినియోగించుకోవాలి

-ప్రముఖ అంతర్జాతీయ ఇంద్రజల ప్రదర్శకులు సామ్ గుంటి

అత్తాపూర్ ఫిబ్రవరి12,ప్రభాతవార్త : ప్రతి ఒక్కరు సేవ చేయడం అలవాటుగా మార్చుకోవాలని ప్రముఖ అంతర్జాతీయ ఇంద్రజల ప్రదర్శకులు సామ్ గుంటి పేర్కొన్నారు. బుధవారం రాజేంద్రనగర్ ఉప్పరపల్లిలో చైతన్య రూరల్ డెవలప్మెంట్ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఉప్పర్ పల్లి. హైదర్ గూడ, రాజేంద్రనగర్ ,చింతల్ మెట్, బుద్వేల్ ,అత్తాపూర్ ప్రాంతాలకు చెందిన ప్రజలు సుమారు 500 మంది ఉచిత హెల్త్ క్యాంప్ లో పాల్గొని ఉచితంగా వైద్య పరీక్షలు చేసుకొని మందులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ శ్యామ్ బాబు మాట్లాడుతూ... కర్నూల్ జిల్లా కేంద్రంగా తమ సంస్థ విద్య వైద్య రంగాలలో అనేక సేవలను ఉచితంగా అందిస్తుందని వైద్యం ఎంతో భారంగా మారిన ఈ రోజులలో ఆర్థికంగా వెనుకబడిన సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఇటువంటి ఉచిత మెడికల్ క్యాంప్ లు నిర్వహించడం అభినందనీయం అని చైతన్య సొసైటీ సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ తమ సాటి వ్యక్తికి

సహాయం చేయాలనే మంచి ఆలోచనను కలిగి వుండాలి అని వైద్య శిబిరానికి హాజరైన వారందరికీ ఆయన పిలుపునిచ్చారు. పేద ప్రజలందరూ ఇటువంటి సేవలను వినియోగించుకొని తమ ఆరోగ్యాలను మెరుగుపరచుకోవాలన్నారు. ఈవైద్య శిబిర ప్రారంభోత్సవంలో క్యాంప్ కన్వీనర్ ల్యూకు శాంసన్ కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ,రాజకీయ నాయకులు పలుగుచెరువు మహేష్ ,రగడంపల్లి శ్రవణ్, సాయి, మాలిక్, రిటైర్డ్ పోలీసు ఆఫీసర్ గోల్కొండ యాదయ్య ,గోల్కొండ సంతోష్, చిన్న సురేష్ , భరత్, పలువురు స్థానిక రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

పార్కులను సుందరీకరణకు ప్రత్యేక చర్యలు : కార్పొరేటర్ పావని వినయ్ కుమార్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:

గాంధీనగర్ డివిజన్‌లోని పార్కులను సుందరీకరించే కార్యక్రమాన్ని వేగవంతం చేయబోతున్నట్లు స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ అన్నారు. డివిజన్‌లోని పీపుల్స్ పార్క్, చిక్కడపల్లి లోని జనతా పార్క్, అష్టలక్ష్మీ పార్క్‌లను బుధవారం హార్టికల్చర్, స్ట్రీట్ లైట్స్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. పార్క్ ల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలని, సుందరీకరణ తో పాటు అంధకారాన్ని తొలగించేందుకు అవసరం వున్న చోట కొత్తగా వీధిలైట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. పీపుల్స్ పార్క్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఫిర్యాదు మేరకు పార్క్‌లో వాటర్ ఫౌంటెన్, కూర్చునేందుకు నూతన బల్లల ఏర్పాటు, పిల్లలు ఆడుకునేందుకు కొన్ని ఆట పరికరాలను అమర్చాలని సూచించారు. చెత్తాచెదారం లేకుండా ప్రతిరోజూ చెత్తను తొలగించాలన్నారు. వాకర్స్ కోసం ప్రత్యేకమైన పాత్‌వే నిర్మించాలని అధికారులకు సూచనలు చేశారు. రానున్న వేసవి కాలంలో ప్రజలు సేద తీరేందుకు డివిజన్ లోని అన్ని పార్క్ లను పచ్చదనం, మౌళిక వసతులతో నందనవనాలను తలపించే విధంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్

పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పావనీ వినయకుమార్

కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, హార్టికల్చర్ అధికారి డి. ఈ ఆశిష్, జిహెచ్ఎంసి ఏఈ సంజయ్, స్ట్రీట్ లైట్స్ సూపర్వైజర్లు బాలు నాయక్, రాజు, బిజేపీ డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, నాయకులు శ్రీకాంత్, దామోదర్, పి.నర్సింగ్ రావు, ఎం.ఉమేష్, ప్రకాష్ యాదవ్, ఆనంద్ రావు, సాయి కుమార్, నీరజ్, పీపుల్స్ పార్క్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగరాజు, సభ్యులు విద్యాసాగర్, శ్రీనివాస్ రావు, రజినీ కాంత్, ఆంజనేయులు, ప్రేమ్ కుమార్, వినోద్ జైన్, గణేష్, అఖిలేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ మాసానికి సిద్ధమవుతున్న పాతబస్తీ

రంజాన్ మాసం సందర్భంగా పలు రకాల జాని మాజ్‌లు

చార్మినార్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : రంజాన్ మాసం దగ్గర పడుతుండటతో హైదరాబాద్ పాతబస్తీలోని పలు ప్రాంతాలకు చెందిన వ్యాపారులు రంజాన్ పండుగకు కావలసిన వస్త్రాలతో పాటు పలు రకాల వస్తువులను దేశంలోని పలు ప్రాంతాలు నుంచి అప్పుడే దిగుమతులు చేశారు. ముస్లింలకు రంజాన్ పెద్ద పండుగ కావటంతో పాతబస్తీలోని చార్మినార్, లాడ్‌బజార్, మదీనా, శాలిబండ, బహదూర్‌పుర, మలక్‌పేట్, సైదాబాద్, ఫలక్‌నుమా ప్రాంతాలలోని మార్కెట్లు ఎంతో రద్దీగా ఉంటాయి. హైదరాబాద్ పాతనగరంలో రంజాన్ నెలలో కోట్లాది రూపాయల వ్యాపారాలు జరుగుతుంటాయి. కొనుగోలుదారులతో పాతబస్తీలోని మార్కెట్లు రంజాన్ మాసంలో ఎంతో రద్దీగా ఉంటాయి. కాగా మార్చి నెల రెండవ తేదీ నుంచి రంజాన్ మాసం ప్రారంభం కానున్నది. మదీనా సమీపంలోని మహ్మద్ క్యాప్ మార్ట్‌లో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని జాని మాజ్‌లను విక్రయిస్తున్నట్లు ఎండి మహ్మద్ ఇలియాస్ బుఖారి వెల్లడించారు. రంజాన్ నెల దగ్గర పడుతుండటంతో వ్యాపారులు ఇప్పటికే రెడిమెడ్ దుస్తులు, వివిధ రకాల వస్త్రాలు, గాజులు, పప్పు దినుసులు, ఇతర ఆహార వస్తువులను దేశంలోని పలు ప్రాంతాలలోని వ్యాపార మార్కెట్లు నుంచి పెద్ద ఎత్తున కొనుగులు చేసి దిగుమతులు చేశారు. రంజాన్‌మాసంలో కోట్లాది రూపాయల హలీం అమ్మకాలు జరుగుతుంటాయి. పాతబస్తీలోని వ్యాపారులు తమ షాపులను అందంగా తీర్చిదిద్దుతున్నారు.

మనువాద భావజాలంతో దళిత, ఆదివాసీలు విద్యకు దూరం

సభలో మాట్లాడుతున్న ఆకునూరి మురళి

సైఫాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: విద్యా ద్వారానే మహిళల జీవితాల్లో వెలుగులు, సమూల మార్పులు వస్తాయని రాష్ట్ర విద్యా శాఖ కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి చెప్పారు. మనువాద భావజాలంతో స్రీలను, దళిత, ఆదివాసీ వర్గాలను విద్యకు గతంలో దూరంగా ఉంచారని ఆయన విచారం వ్యక్తం చేశారు. దళిత స్త్రీ శక్తి ఆధ్వర్యంలో బుధవారం సామ్రాట్ కాంప్లెక్స్‌లో జరిగిన రాష్ట్ర మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహిళలకు, బాలికలకు వారి హక్కులను సవ్యంగా అమలు చేయడానికి దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ గడ్డం ఝాన్సీ చేస్తున్న కృషిని ఆ

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

స్థానిక ఎన్నికల్లో సిపిఎంను గెలిపించాలి : మల్లారెడ్డి

చేర్యాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాడే సిపిఎంను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ప్రజలను కోరారు. బుధవారం సిపిఎం కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం పోరాడే గొంతుకలను స్థానిక ఎన్నికల్లో గెలిపిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. సమావేశంలో రాళ్లబండి శశిధర్, కొంగరి వెంకటమావో, బండకింది అరుణ్‌కుమార్, బద్దిపడగా కృష్ణారెడ్డి, చొప్పరి రవికుమార్, తాడూరి రవీందర్, అత్తిని శారద, దాసరి శ్రీకాంత్, రాళ్లబండి నాగరాజు, ఎండి షఫీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం సుపరిపాలన దినోత్సవం

స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

చిన్నకోడూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : మండల పరిధిలోని కమ్మర్ల పల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. డిఈవోగా శ్రీక్షశ్రీ, ఎంఇవోగా దివ్యా, హెచ్ఎంగా వర్షాలు వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా సన్విశ్రీ, శ్రీజ,దివ్యా, భార్గవి, రామ్‌చరణ్, అర్జున్, యశ్వంత్ వ్యవహరించారని హెచ్ఎం పానుగంటి నర్సింహాచారి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణా, రేణుకా, దీప్తి, రేణుకా, మమతలు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

ఎబివిపి ఖేల్ ఖో కన్వీనర్ ప్రశాంత్

విజేతలకు బహుమతులు అందజేసిన దృశ్యం

హుస్నాబాద్ టౌన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూరాణించాలని ఎబివిపి(అఖిల భారతీయ విద్యార్థి సమాఖ్య) సంఘం ఖేల్ ఖో కన్వీనర్ ప్రశాంత్ అన్నారు. బుధవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పట్టణంలోని రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎబివిపి సంఘం విద్యార్థుల సమస్యల పరిష్కారం దిశగా పోరాటాలు నిర్వహించడంతోపాటు వారి శారీరక ఎదుగుదల కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘటన కార్యదర్శి లక్ష్మీపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాకేష్, రాజు, రాహుల్, చరణ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

రైతులను దోపిడీ చేస్తున్న ప్రభుత్వం

రైతు ఐక్యత సంఘం నియోజకవర్గ కన్వినర్ రవిందర్‌గౌడ్



మాట్లాడుతున్న రవీందర్‌గౌడ్

హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : కందుల కొనుగోలు విషయంలో ప్రభుత్వం రైతులను దోపిడీ చేస్తుందని రైతు ఐక్యత సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో హుస్నాబాద్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు ప్రక్రియలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎకరాకు మూడు క్వింటాళ్ల మాత్రమే కొనుగోలు చేస్తున్నారని వాస్తవానికి ఎకరాకు 6 నుండి 8 క్వింటాళ్ల వరకు కందులు పండుతాయన్నారు. ఈ కొనుగోలు కేంద్రాలలోనే బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎకరాకు 6క్వింటాల్ల చొప్పున కొంటే ఇప్పుడు మూడు క్వింటాల్లే కొనడంతో రైతులు దళారులకు కందులు అమ్మి నష్టపోతున్నారని ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచన చేసి రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతులతో కలసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

శాంతియుత ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సహకరించాలి : ఎస్ఐ రాజు

కొమురవెల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలో భాగంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగొద్దని ఎస్ఐ రాజు గ్రామస్తులకు సూచించారు. మండల పరిధిలోని గౌరాయి పల్లిలో బుధవారం గ్రామాన్ని సందర్శించి ప్రజలతో మాట్లాడారు. శాంతియుత వాతారణంలో ఎన్నికలు నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్రజల రక్షణకు సిసి కెమెరాలు ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి గ్రామంలో స్వచ్ఛంగా ముందుకు వచ్చి సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరం జరిగితే వెంటనే 1930కి ఫిర్యాదు చేయాలన్నారు. గ్రామంలో ఎవరూ బెల్టుషాపులు నిర్వహించొద్దన్నారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన అనుమానస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100కు కాల్ చేయాలన్నారు. గంజాయి తదితర మత్తు పదార్థాల జోలికవెళ్లొద్దన్నారు. కార్యక్రమంలో పోలీసు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ రాజు

డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాటం చేస్తాం

బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

గుమ్మడిదల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ గుమ్మడిదల మండలం డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షా శిబిరంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పాల్గొని వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం దిగివచ్చి డంపింగ్‌యార్డ్ సమస్య తీర్చకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే కాదు, ఢిల్లీ వరకైనా వెళ్లి సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గుమ్మడిదల మండల అధ్యక్షులు కావలి ఐలేష్, జిన్నారం మండల అధ్యక్షులు జగన్‌రెడ్డి, సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాపరెడ్డి, రాష్ట్ర నాయకులు అందూర్ నర్సింగ్‌రావు, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు శ్యామల అంజిరెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, పటాన్‌చెరు కిసాన్ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ రాఘవరెడ్డి, గుమ్మడిదల మండల ప్రధాన కార్యదర్శి బుచ్చగారి రాంరెడ్డి, గుమ్మడిదల మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు సార స్రజనలక్ష్మి, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ ఇన్‌ఛర్జి అశోక్, నల్లవల్లి గ్రామ బూత్ అధ్యక్షులు శేఖర్, రాజశేఖర్ రెడ్డి, ముత్యాల గౌడ్, సత్యనారాయణ, యాదగిరి, మధు గౌడ్, అన్నారం గ్రామ మహిళ మోర్చా అధ్యక్షులు సుంకరి కవిత, అనురాధ, అనిత, నల్లవల్లి గ్రామ జేఏసీ సభ్యులు, మండల జేఏసీ సభ్యులు, నల్లవల్లి గ్రామ డ్వాక్రా గ్రూప్ సభ్యులు, భారీ ఎత్తున మహిళలు, గ్రామ ప్రజలు, యువ సంఘాలు పాల్గొన్నారు.



దీక్షా శిబిరంలో పాల్గొని మాట్లాడుతున్న గోదావరి అంజిరెడ్డి

ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న పిఆర్‌టియు నేతలు

రాష్ట్రస్థాయి సైన్స్ మేళాకు ఎంపికైన ఉపాధ్యాయుడికి సన్మానం

మర్కుక్, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త): ఈనెల 28న జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఎస్సీఈఆర్‌టి వారు నిర్వహించే రాష్ట్ర స్థాయి సైన్స్ మేళాకు మండల పరిధిలోని దామరకుంట పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు చిన్నబ్రహ్మయ్యను పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసుపల్లి శశిధర్‌శర్మ, మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్‌రావు, కుమార్‌లు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల ఉపాధ్యక్షుడు యాదిరెడ్డి, ఉపాధ్యాయులు వైవి.రెడ్డి, కేశవరెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబానికి మంత్రి ఆర్థిక సహాయం

అక్కన్నపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : ఇటీవల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీకి వెళ్లి మరణించిన రెండు కుటుంబాలకు రాష్ట్ర రావాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రూ 25వేల చొప్పున సహాయాన్ని అందించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య తెలిపారు. పది రోజుల క్రితం కూలీకి వెళ్లి మరణించిన తల్లి కూతుళ్ల కుటుంబాలను పరామర్శించిన మంత్రి దినకర్మ కార్యక్రమానికి సహాయం అందిస్తానని చెప్పి బుధవారం రోజున వారి కుటుంబాలకు అందజేయాలని వారికి పంపించినట్లు వివరించారు. మృతుల కుటుంబాలతో పాటు బాదిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జేరిపోతుల అంజయ్య, గొర్ల స్వప్న,శ్రీనివాస్,మంద పర్శరాములు,కొలిపాక అశోక్,వంగ మహేందర్‌రెడ్డి,సారయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

పాఠశాలకు విరాళం అందజేసిన ఉపాధ్యాయులు

జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త): మండల పరిధిలోని అనంతసాగర్ ప్రాథమిక పాఠశాలలో 11 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తి చేపట్టి విద్యార్థులకు విద్యాబోధన చేసి బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడు రవికుమార్, ఉపాధ్యాయురాలు మౌనికలు తాము పనిచేసిన పాఠశాలకు రూ.10వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ తాము పనిచేసిన పాఠశాలలో తగిన వసతులు లేకపోవడంతో విద్యార్థుల అవసరాలు తీర్చేందుకు తమవంతు సహాయంగా విరాళం అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, నాయకులు, గ్రామస్తులు శ్రీశైలం, భాస్కర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

వెల్దుర్తి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: నర్సాపూర్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం వెల్దుర్తి మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 2,09,000 విలువగల చెక్కులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆవుల రాజిరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ గౌడ్, నాయకులు నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, దుర్గాగౌడ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తా చాటాలి

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 12,ప్రభాతవార్త: పట్టబద్రుల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని ఆ పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి అన్నారు. ఉపాధ్యాయ, పట్టబద్రులు, స్థానిక సంస్థల ఎన్నికల కోసం బిజెపి మండలాధ్యక్షుడు పోగుల రాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి చిన్నమలై అంజిరెడ్డి గెలిపించాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలతోపాటు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చూపించాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు అశోక్, శంకర్, సురేష్, దశరథం, శ్రీనివాస్, ఆకుల రాజు, మధు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

అంజిరెడ్డికి మద్దతు తెలపాలని న్యాయవాదులను కోరుతున్న గోదావరి

బిజెపి అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపించాలి

గజ్వేల్, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త): ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ బిజెపి బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి సి.అంజిరెడ్డికి మద్దతుగా బుధవారం ఆయన సతీమణి గోదావరి అంజిరెడ్డి గజ్వేల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు దశాబ్దాలకుపైగా ప్రజాసేవలో అందరి ఆదరాభిమానాలను సంపాదించుకున్న వ్యక్తి అంజిరెడ్డి అన్నారు. పలు సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారని, ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలిచిన అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలన్నారు. అంతకుముందు గజ్వేల్ కోర్టులో న్యాయవాదులను కలిసి మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్, మండల అధ్యక్షుడు పంజాల అశోక్‌గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు యెల్లు రాంరెడ్డి, కుడిక్యాల రాములు, ఉప్పల మధుసూదన్, నీల చంద్రం, నాయిని సందీప్‌కుమార్, తిరుపతిరెడ్డి, మంద వెంకట్, భాస్కర్‌రెడినడ, నర్సింహాచారి, కొన్నె రాజశేఖర్‌రెడ్డి, గణేష్, కుమార్‌గౌడ్, భీంకుమార్, హరికుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలి

మాట్లాడుతున్న బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్

వెల్దుర్తి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: ప్రస్తుతం జరుగుతున్న గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ నుండి బలపరిచిన రాజిరెడ్డి, కొమురయ్యలను గెలిపించాలని జిల్లా బీజేపీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, ఎన్నికల ఇన్‌ఛార్జి విష్ణువర్ధన్ రెడ్డిలు బీజేపీ కార్యకర్తలకు సూచించారు. మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ఆవరణలో మంగళవారం బీజేపీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో బీజేపీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు గడపగడపకు తీసుకెళ్లాలని అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడానికి గ్రాడ్యుయేట్ ఓటర్లను అభ్యర్థించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దాసు, మాజీ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, నాయకులు నర్సింలు, శ్రీనివాస్, నాగరాజు, శ్రీధర్ గౌడ్, సంజీవరెడ్డి, నవీన్, విక్రమ్, వెంకటేశం, శివరాములు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో అలసత్వం వద్దు : ఎంపిడివో

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 12,ప్రభాతవార్త: గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో దామోదర్ అధికారులను ఆదేశించారు. బుధవారం చిన్నశంకరంపేట పట్టణంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈజీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వేసవి కాలం వస్తున్నందున నర్సరీలలో మొక్కలు ఎండిపోకుండా చూడాలని, ఉపాధి హామి పనులను సక్రమంగా నిర్వహించాలి సూచించారు. కార్యక్రమంలో ఏపీవో రాజ్‌కుమార్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడివో దామోదర్

అభివృద్ధి, సంక్షేమానికి సిఎం రేవంత్‌రెడ్డి సర్కారు కృషి

కాంగ్రెస్ పార్టీ నేతలు హరికృష్ణ, అత్తు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

అభివృద్ధి, సంక్షేమానికి సిఎం రేవంత్‌రెడ్డి సర్కారు కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం సిద్దిపేట పట్టణ అధ్యక్షురాలిగా మార్క పద్మను నియమించి బుధవారం పార్టీ క్యాంపు కార్యాలయంలో నియామక పత్రాన్ని అందించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి మహిళలకు సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని సిఎం రేవంత్‌రెడ్డి నెరవేరుస్తూ వస్తున్నారని తెలిపారు. మహిళలను మరింత ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి వడ్డీ లేని రుణాలు అందిస్తున్నారని తెలిపారు. గత బిఆర్ఎస్ పాలనలో మహిళలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోరి రాగానే ఇద్దరి మహిళలకు మంత్రి వర్గంలో చోటు కల్పించిన ఘనత రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులను గడపగడపకు తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేద్దామన్నారు. కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీ, పార్టీ నాయకులు పయ్యావుల ఎల్లం, గయాజుద్దీన్, మంద పాండు, అజ్మత్, రజిని తదితరులు పాల్గొన్నారు.

మార్క పద్మకు నియామకం పత్రాన్ని అందిస్తున్న పార్టీ నాయకులు

బాధిత కుటుంబీకులకు పరామర్శ

సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని రూరల్ మండలం బస్వాపూర్‌లో మాజీ సర్పంచ్ సదాశివరెడ్డి నానమ్మ అలూరి మణెమ్మ మృతి చెందడంతో భాధిత కుటుంబీకులను సిద్దిపేట నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అలాగే ఇరుకోడు గ్రామ కాంగ్రెస్ గణవపరం ప్రవీణ్ కుటుంబీకులు నర్సయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబీకులన పరామర్శించి ఓద్చారరు. నారాయణరావుపేట గ్రామంలో బందారం రమేష్‌గౌడ్ కుటుంబీకులు నవీన్‌గౌడ్ మరణించడంతో బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. బాధిత కుటుంబాలు ధైర్యంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద పాండు ముద్దం లక్ష్మీ, రజావీర్, కరుణాకర్, అంజిరెడ్డి, రాములు, బాబీష్, మల్లారెడ్డి, మహిపాల్‌రెడ్డి, రాజమహమ్మద్, వాహబ్, రాజిరెడ్డి, మంద వనజ, మల్లేశం, ప్రతాప్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

దుబ్బాక, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంత నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని సిద్దిపేట జిల్లా కేంద్రానికి చెందిన లోహిత్ సాయి ఆసుపత్రి వైద్యులు తెలిపారు. మండల పరిధిలోని తిమ్మాపూర్‌లో బుధవారం లోహిత్ సాయి ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ అమిశెట్టిస్టభాస్కర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో జనరల్ పిజియన్, గైనిక్, కార్డియాలజీ, ఆర్థో తదితర వైద్య సేవలను ఉచితంగా అందించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవా లన్నారు. చెడు వ్యసనాలకు బానిసలై ఆరోగ్యాలను పాడు చేసుకోవద్దన్నారు. శిబిరంలో డాక్టర్లు సాగర్, శ్రావ్య, వీరేష్, మణి ప్రసన్న. శివలు, అసుపత్రి మేనేజర్లు తిరుపతిరెడ్డి, చంద్రశేఖర్, రమేష్‌బాబు, స్బింది, గ్రామ నాయకులు రవీందర్‌రెడ్డి, సుధీర్ తదతరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

గజ్వేల్, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త): గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామానికి చెందిన ఎర్ర బండారి రవీందర్ రెండురోజుల క్రితం అప్పులబాధ భరించలేక ఆత్మహత్య చేసుకోగా విషయం తెలుసుకున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవీందర్ ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. మృతునికి భార్యతో పాటు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని, వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, నాయకులు విష్ణురెడ్డి, రమేష్, యాదగిరి, బిక్షపతి, నరేష్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

మర్కుక్, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త): మండల పరిధిలోని దామరకుంట గ్రామానికి చెందిన కటిక నర్సింలు ఇటీవల పక్షవాతంతో బాధపడుతూ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపిపి పాండుగౌడ్, మాజీ జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, తాజా మాజీ వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, తాజా మాజీ ఎంపిటిసి కృష్ణయాదవ్, తాజా మాజీ సర్పంచ్ గాయత్రి బాల్‌నర్సయ్యలు మృతుని కుటుంబాన్ని బుధవారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. వీరితో పాటు ఏఎంసి మాజీ డైరెక్టర్ పత్తి బాబు, మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మహేష్, నాయకులు రాజు, రమేష్, సాయి తదితరులు ఉన్నారు.

పాల రైతుకు ప్రమాద బీమా అందజేత

కొండపాక, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : హెరిటెజ్ పాడి రైతులకు రెండు లక్షల ప్రమాద బీమాచెక్కులను అందించినట్లు తెలిపారు. బుదవారం దుద్దెడ శంభు దేవాలయం వద్ద దయ్యాల మల్లేశం పాడి రైతు గత నాలుగు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ సందర్భంగా హెరిటెజ్ ఫుడ్స్ లిమిటెడ్ వారు మృతుని భార్య సుమలతకు రెండు లక్షల ప్రమాద బీమాపత్రాలను అందించారు. అనంతరం హరిటెజ్ పాడి రైతులకు ప్రమాద బీమాపై అవగహన కల్పించారు. పాడి రైతుల సంక్షేమం కోసం హెరిటెజ్‌లో పాలు పోసే రైతులకు బీమా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో హరిటెజ్ జోనల్ హెడ్ సత్యనారాయణ, రీజినల్ హెడ్ వరప్రసాద్, సిద్దిపేట బిఎంసి మేనేజర్ శ్రీకర్‌రెడ్డి, శంభు దేవాలయం చైర్మన్ మంచాల శ్రీనివాస్, వడ్డకొండ శ్రీనివాస్, బాలాజీ, పుగనూరి నరేష్ పాల్గొన్నారు.

ఘనంగా సమక్క సారలమ్మ పండుగ

పూజల్లో పాల్గొన్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త): గజ్వేల్ మండలం బూర్గుపల్లి గ్రామంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ పండుగ సందర్భంగా దేవాలయంలో మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుంటుకు రాజు, రాష్ట్ర మైనార్టీ నాయకుడు ఖాజా విరాసత్‌అలీ, గ్రామస్తులు ఉన్నారు.

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కందుల కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కార్యదర్శి జాన్‌వెస్లీ

గజ్వేల్, ఫిబ్రవరి 12(ప్రభాతవార్త): గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం కందుల కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భ

శివాలయంలో పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



భజనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి మండలపరిధిలోని జాన్కంపల్లి, దుద్యాల్‌మండలం అల్లిఖాన్‌పల్లిగ్రామంలోని శివాలయంలో నిర్వహించిన పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు. శివాలయంలో శివునికి అభిషేకం, హోమం, ప్రత్యేకపూజలను నిర్వహించడం జరిగింది. జ్యోతిర్లింగాలపూజ అనంతరం తీర్థప్రసాదాలను అందుకుని శివస్వాములు నిర్వహిస్తున్న భజనకార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, నరేష్‌గౌడ్, మహేందర్, బసప్ప, ఎరన్‌పల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భవాని రామలింగేశ్వరస్వామి వార్షికోత్సవాలు

కరపత్రం ఆవిష్కరిస్తున్న దేవాలయం నిర్మాణదాత రేగట్టి శ్రీనివాస్

ఆమనగల్లు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

ఆమనగల్లుపట్టణంలోని అయ్యప్పకొండపైగల శ్రీభవానిరామలింగేశ్వర స్వామి దేవాలయ తృతీయవార్షికోత్సవాలు ఫిబ్రవరి 14నుండి 16వరకు జరుగనున్నాయి. మూడురోజులపాటు నిర్వహించే ఉత్సవాలలో పలు ప్రత్యేక ఆధ్యాత్మికకార్యక్రమాలు నిర్వహించనున్నారు. తృతీయవార్షికోత్సవ ఆహ్వానపత్రంను బుధవారం ఆలయ ఆవరణలో రేగట్టి శ్రీనివాస్ శివ భక్తులతో కలిసి ఆవిష్కరించారు. ప్రతి ఏడాదిలాగే ఈఏడాది కూడా వార్షిక ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. అంతకుముందు శ్రీభవానిరామలింగేశ్వరస్వామికి భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నారు. చివరిరోజు ఫిబ్రవరి 16న శివపార్వతులకళ్యాణోత్సవం జరుగనున్నదని, ఉత్సవాలలో పాల్గొనేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావాలని రేగట్టి శ్రీనివాస్ కోరారు. కార్యక్రమంలో శివభక్తులు నాగిళ్ళ శ్రీనివాస్, పద్మప్రశాంత్, యాదయ్య, సిద్దు తదితరులు ఉన్నారు.

రుణాలపై డ్వాక్రా మహిళలకు అవగాహన

మహిళలకు రుణాలపై అవగాహన కల్పిస్తున్న రీజనల్ ఆఫీసర్ రాజేష్

కోట్‌పల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త;

డ్వాక్రామహిళలకు రుణాలపై అవగాహన ఎంతో ముఖ్యమని రీజనల్ ఆఫీసర్ రాజేష్ అన్నారు. బుధవారం కోట్‌పల్లి మండలకేంద్రంలో డ్వాక్రా మహిళాసంఘలతో అయన సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, డ్వాక్రామహిళలకు ఒకగ్రూపులో ఒకరికి రూ.1 లక్ష నుంచి రూ.5లక్షల వరకు సీసీఎల్ లక్పథి దిదిలోన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా లోన్ తీసుకొని సక్రమంగా కడితే ఐదు నెలల తరువాత సంఘసభ్యులకు మళ్లీ రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళలకు బ్యాంకులో హెల్త్ ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేయించుకోవాలని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో యూనియన్ బ్యాంకు మేనేజర్ జీషాన్, ఏపీయం శివయ్య, సీసీలు సంజీవ్, హన్మంతురెడ్డి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

జెపి దర్గాను సందర్శించిన హీరో విశ్వక్‌సేన్

బాబా దర్శనానికి వెళ్తున్న హీరో విశ్వక్‌సేన్

షాద్‌నగర్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

రంగారెడ్డిజిల్లా కొత్తూరుమండలంలో ఉన్న జెపిదర్గాను ప్రముఖ సినీహీరో విశ్వక్‌సేన్ సందర్శించుకున్నారు. త్వరలో విడుదలకానున్న తన సినిమా లైలా విజయవంతంకావాలని కుటుంబసభ్యులతో కలిసి దర్గాను దర్శించుకొని ప్రత్యేకప్రార్థనలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తను చిన్నప్పటి నుండి ఈదర్గాకు వస్తుండేవాడినని, ఈమధ్యకాలంలో కొద్దిగా బిజీగా ఉండి రాలేకపోయానని, తనచిత్రం లైలా విడుదల సందర్భంగా రావడం జరిగిందని అన్నారు. హీరో విశ్వక్‌సేన్. ఈసందర్భంగా బాబాకు ప్రత్యేక చాదర్‌పూలను సమర్పించాక స్థానికభక్తులు హీరో విశ్వక్‌సేన్‌కు ఘనస్వాగతం పలికారు.

పోలింగ్‌స్టేషన్‌ల ఏర్పాటుపై నేడు సమావేశం

జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

రాష్ట్ర ఎన్నికలసంఘం అదేశాలమేరకు జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో గురువారం అన్ని రాజకీయపార్టీల నాయకులతో పోలింగ్ స్టేషన్‌ల ఏర్పాటుపై సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ బుదవారం ఒకప్రకటనలో తెలిపారు. జడ్పిటీసి, ఎంపిటిసి ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్‌స్టేషన్‌ల ఏర్పాటు విషయమై అన్ని రాజకీయపార్టీల వారితో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం 11గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందని ఆయన తెలిపారు. మండలంలోని అన్ని రాజకీయపార్టీల నాయకులు సమావేశంలో పాల్గొనాలని ఆయన సూచించారు.

మన ఎమ్మెల్యే బోళాశంకరుడు

-కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాగిళ్ల గోపాల్‌గుప్త

ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి రూ.2లక్షలు విరాళం

షాద్‌నగర్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బోళాశంకరుడని షాద్‌నగర్ ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ సీనియర్‌నాయకుడు నాగిళ్ల గోపాల్‌గుప్తా కితాబిచ్చారు. షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాగిళ్ల గోపాల్‌గుప్తా రూ.2లక్షల విరాళాన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు చెక్కు రూపంలో అందజేశారు. అదేవిధంగా దస్తావేజు లేఖరి వాహబ్ కళాశాల భవన నిర్మానానికి తనవంతు సహాయంగా ఒక లక్షరూపాయల చెక్కును ఎమ్మెల్యేకు అందజేశారు.

ప్రభుత్వ జీతాలు తీసుకునేది ఇందుకేనా..?

-సహజవనరుల రక్షణ మీబాధ్యత కాదా..?
-ఎమ్మెల్యే, ఉన్నతాధికారులు, న్యాయస్థానాలు ఆదేశించినా పట్టించుకోరా..?
-ప్రజలకు జవాబుదారీతనంలేని ఉద్యోగాలు ఎందుకు..?
-కానుగులకుంట అక్రమాలపై చర్యలు తీసుకునేదెప్పుడు..?
-మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఆవేదన

షాద్‌నగర్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

బాధ్యతగల ప్రభుత్వోద్యోగాలను నిర్వహిస్తూ తమ ఉద్యోగాలకే కళంకం తెచ్చేవిధంగా కొందరు అధికారులు వ్యవహరించడం బాధాకరమని ప్రజలకు, వారిభవిష్యత్తుతరాలకు ఉపయోగపడే సహజవనరులను నాశనంచేస్తుంటే చర్యలు తీసుకోవాల్సిన అధికారులు కాలయాపనచేస్తూ నష్టం చేస్తున్నారని, ప్రజలసొమ్ముతో ప్రభుత్వాధికారులకు జీతాలిచ్చేది ఇందుకేనా అని షాద్‌నగర్ మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫరూఖ్‌నగర్‌మండలం లింగారెడ్డిగూడ గ్రామశివారులోగల కానుగులకుంట (వీరమోనికుంట)కు సంబంధించిన వరదనీరు కల్వర్టు బ్రిడ్జిలోకి వెళ్లకుండా నిర్మించిన అక్రమకట్టడాలను తొలగించుటపై గతంలో అనేక ఫిర్యాదులు చేసినట్లు బక్కని మీడియాకు తెలిపారు. పురాతన కాలంలో కులవృత్తులవారి చేత భూములు ఇచ్చి ఉన్నారని, ఈభూములు కుంటలో నీరున్నప్పుడు తడిభూములను సేద్యం చేసేవారని, సర్వే నెం.26,27,28, 29,30లో వరదనీరు పురాత కాలం నుండి పాత కర్నూల్‌రోడ్డు అనగా సదరుభూమి ఉత్తరభాగాన బ్రిడ్జినుండి గుండ్లకుంటకు కలిసేదని, పైభూమిని పశ్చిమభాగంలో జగ్గంబావి వర్షాకాలంలో వ్యవసాయానికి ఉపయోగించే కాలువ కలదని పేర్కొన్నారు. మాగంటి నరసింహమూర్తి, మాగంటి సరస్వతి అనేవారు కొనుగోలుచేసిన భూమిచుట్టూ కాంపౌండ్‌వాల్ నిర్మించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అంశాలపై పలుదఫాలుగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నుండి మొదలుకొని జిల్లా కలెక్టర్ వరకు అదేవిధంగా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ వ్యవహారంపై గ్రామ కార్యదర్శి నోటీసులు ఇచ్చినా వాటిని బేఖాతరు చేసిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. నీటి పారుదలశాఖ అధికారి కరుణశ్రీ 2023 మార్చి9న రెవెన్యూ డివిజన్ అధికారికి ఈ అక్రమాలపై ఫిర్యాదు చేయగా 2023 జులై1న ఇరిగేషన్ డిప్యూటీ కరుణశ్రీ తదితర రెవెన్యూ అధికారులు సంయుక్తంగా విచారణ జరిపారని ఆయన గుర్తు చేశారు. ఈవిచారణలో కరుణశ్రీ అప్పటి తహసీల్దార్ కె.గోపాల్, ఇరిగేషన్ ఏఈ రవీందర్‌రెడ్డి, సర్వేయర్ ధరావత్ భీమ్లానాయక్ బృందం విచారణ జరిపిన వారిలో ఉన్నారని పేర్కొన్నారు. అయితే అధికారులు పూర్తిగా తప్పుడు రిపోర్టులు చూపించారని బక్కని నర్సింహులు ఆరోపించారు. కేవలం రెండు కల్వర్టులు మాత్రమే ఉండగా ఐదు కల్వర్టులు ఉన్నట్లు వారి రిపోర్టు తప్పులతడకగా ఉందని ఆక్షేపించారు.

ప్రహరీగోడకు అడ్డంగా నిలిచిన నీటిని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు (ఫైల్)

అనురాగ్‌లో తర్మెక్స్ స్టూడెంట్ క్లబ్ ప్రారంభం

తర్మెక్స్ స్టూడెంట్ క్లబ్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

వెంకటాపూర్ అనురాగ్ యూనివర్శిటీలో తర్మెక్స్‌స్టూడెంట్ క్లబ్‌ను బుధవారం ప్రారంభోత్సవం చేసినట్లు డీన్ విజయ్‌కుమార్ తెలిపారు. అనురాగ్ యూనివర్శిటీ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో తర్మెక్స్ స్టూడెంట్‌క్లబ్‌ను సైన్స్‌అండ్‌సప్లై ఎబిలిటీ ఫెడరేషన్ యూనివర్శిటీ ఆస్ట్రేలియా ప్రొఫెసర్ అపూర్వకుమార్ చేత ప్రారంభించినట్లు తెలిపారు. ఈసందర్భంగా సదరు ప్రొఫెసర్ బాయిలింగ్ ఇన్ లిక్విడ్ సోడియం అనే అంశంపై ప్రసంగించారు. లిక్విడ్‌సోడియం ప్రయోజనాలు, విశిష్టత వాటి అప్లికేషన్‌లపై వివరించారు.

ఈకార్యక్రమంలో క్లబ్ కోఆర్డినేటర్ జి.అరుణ్‌రెడ్డి, మెకానికల్‌విభాగాధిపతి కె.శ్రీనివాసచలపతి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ సికిందర్‌బాబా, కిష్టయ్య, క్లబ్ ఫ్యాక్టలీ సభ్యులు పి.విశ్వనాథ్, వి.శ్రీకాంత్, బిపి మద్దిలేటి, కె.సందీప్‌కుమార్, హెచ్.అమరేశ్, టి.అన్యూహ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాబోయ్..పులి..

-అనంతగిరిలో పులి సంచారం..
-వాహనదారుల కంట పడటంతో సోషల్ మీడియాలో చక్కర్లు..
-అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారుల సూచన..

వికారాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

పులి బాబోయ్..పులి. ఈమాట అప్పుడప్పుడు అనంతగిరి అటవీప్రాంతంలో వినిపించడం షరా మామూలే. మంగళవారం రాత్రిసమయంలో అనంతగిరి అటవీప్రాంతం గుండా వెళ్తున్న వాహనదారులకు చిరుతపులి రోడ్డు దాటుతుండటాన్ని చూశారు. దీంతో వారివద్ద ఉన్న సెల్‌ఫోన్లతో వీడియో తీసి సోషల్‌మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో అనంతగిరి అటవీప్రాంతంలో పులి సంచరిస్తుందనే వార్త సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతుంది. ఈవిషయాన్ని తెలుసుకున్న అటవీశాఖ అధికారులు పులి సంచారంకు సంబంధించిన ఆనవాళ్ళు గుర్తించేపనిలో నిమగ్నమయ్యారు.

అటవీప్రాంతంలో పులి సంచరించే వీలుందని, అటవీప్రాంతంలోకి పర్యాటకులు వెళ్ళరాదని, అధికారులు హెచ్చరికబోర్డులు ఏర్పాటుచేశారు. అనంతగిరి చుట్టుపక్కల ఉన్న గ్రామస్తులు సైతం ఒంటరిగా అటవీ పరిసరప్రాంతాలకు వెళ్ళరాదని, గుంపులుగుంపులుగా వెళ్ళాలని సూచించారు. పులి సంచరించినట్లు సోషల్‌మీడియాలో వార్తలు వచ్చినప్పటికీ పులి అడుగులకు సంబంధించిన గుర్తులు తమకు అగుపించలేదని జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్ స్పష్టంచేశారు. ఏదిఏమైనా అప్రమత్తంగా ఉండటంలో తప్పులేదని, పులి సంచరించేందుకు వీలుగా అటవీప్రాంతం ఉందని ఆయన తెలిపారు.

పార్టీకి పనిచేసిన నాయకులకు న్యాయం చేయండి

-చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భీంభరత్ వినతి

సిఎంని కలిసిన చేవెళ్లనియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి భీంభరత్

చేవెళ్ళ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

చేవెళ్లనియోజకవర్గంలో మొదటినుండి కాంగ్రెస్‌పార్టీలో పనిచేసిన కార్యకర్తలకు, నాయకులకు సరైనన్యాయం జరుగడంలేదని, తగినగుర్తింపును కల్పించాలని చేవెళ్లనియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి భీంభరత్ విన్నవించారు. బుధవారం సిఎం రేవంత్‌రెడ్డిని తననివాసంలో చేవెళ్ల నియోజకవర్గంలోని ముఖ్యనాయకులతో చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి భీంభరత్ కలిసి చేవెళ్ల అభివృద్ధిపై పలు అంశాలపై చర్చించారు. ఖాళీగా ఉన్న నామినేటెడ్ పదవులల్లో పార్టీకి నిబద్ధతగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నవారికి కేటాయించాలని, తగినగౌరవం కల్పించాలని సిఎం రెవంత్‌రెడ్డికి విన్నవించారు. అందుకు సిఎంరేవంత్‌రెడ్డి సానుకులంగా స్పందిచారు. కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్యనియంత్రణ బోర్డుమెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీస్, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి,దామరిగిద్ద మాజీ సర్పంచ్ మదుసూదన్‌గుప్తా, దామర్లపల్లి మాజీ సర్పంచ్ యాదయ్య, చేవెళ్ల మండల యూత్‌నాయకులు మద్దెల శ్రీనివాస్, నాయకులు పెంటారెడ్డి, టెకులపల్లి శ్రీనివాస్‌యాదవ్, సుశాంత్, నవాబ్‌పేట్‌మండల వర్కింగ్ అధ్యక్షు డు కొండల్‌యాదవ్, సుబాష్ తదితరులు పాల్గొన్నారు.

సిఎంని కలిసిన బంజారా నాయకులు

సిఎంకు ఆహ్వానపత్రికను అందిస్తున్న కమిటీ సభ్యులు

కొడంగల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

సిఎం రేవంత్‌రెడ్డిని సేవాలాల్ ఉత్సవకమిటీ సభ్యులు,బంజారా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.బుధవారం హైద్రాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసంలో కలిసి సేవాలాల్ జయంతి ఉత్సవాల ఆహ్వానపత్రికను అందజేశారు.ఈసందర్భంగా సేవాలాల్ ఉత్సవకమిటీ అధ్యక్షులు శివచౌహాన్, ఉత్సవకమిటీ జనరల్ సెక్రటరీ, మాజీమున్సిపల్‌కౌన్సిలర్ శంకర్‌నాయక్, ఎస్టీసెల్‌రవినాయక్,మాజీసర్పంచ్‌రెడ్యానాయక్,బాపల్లిసంతోష్,రాంచందర్,కోస్గీ మాజీమున్సిపల్‌కౌన్సిలర్‌భానునాయక్,రాములునాయక్‌లున్నారు.

బలహీనపడుతున్న గురుశిష్యుల బంధం

విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులు

నవాబుపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

గురుబ్రహ్మ గురువిష్ణుః గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురువే నమః అంటూ గురువుకు అత్యున్నతమైన స్థానాన్ని ఆపాదించిన తరుణం మనది. ఈలాంటిస్థానానికి కొందరు కళంకం తీసుకువస్తున్నఘటనలను పుంఖానుపుంఖాలుగా వినిపిస్తున్నవిషయం విదితమే. గురువు శిష్యురాలిని వివాహం చేసుకున్నారని, శిష్యుడు గురువును వివాహం చేసుకున్నారని కథనాలు వినిపిస్తున్న వైనం ఆందోళన కలిగించేదిగా మారిందని గురుశిష్యుల బంధం బలహీనపడుతున్నదని పరిశీలకులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఈవిధానం ఈలాగే కొనసాగితే గురుశిష్యుల బంధానికి అర్థం పూర్తిగా మారిపోతుందని ఈబంధాన్ని పవిత్రంగా పదిలపరచడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉన్నది. వినయవిధేయతలకు కట్టుబడి శిష్యులు, క్రమశిక్షణకు, వాత్సల్యానికి, ప్రేమానురాగాలకు, అంకితభావానికి గురువు కట్టుబడి ఉన్నప్పుడే ఈ బంధం బలంగా ఉంటుంది. గురుశిష్యులు అనగానే ముందుగా గుర్తుకువచ్చేది ఉపాధ్యాయులు, విద్యార్థులు. గురుశిష్యులంటే ఏదైనా ఒకరినుండి మరొకరు అభ్యసించే ప్రతిదీ గురుశిష్యుల బంధమే అవుతోంది. ప్రతియేటా సెప్టెంబర్ ఐదున నిర్వహించే గురుపూజోత్సవ దినోత్సవం కేవలం ఈబంధానికే ప్రతీకగా భావిస్తారు. నిజానికి ఏ రకమైన శిష్యరికంచేసినా అదిగురువుగానే విశ్వసించాలి. ఒకనాడు గురువులు తమ పిల్లల కంటే అధికంగా శిష్యులకు ప్రాధాన్యతనిచ్చే సంస్కృతి ఉండేది. గురువంటే దైవంతో సమానమనే భావన శిష్యుల్లో కూడా ఉండేది. నేడు అందుకు భిన్నమైన పరిస్థితులను చూస్తున్నాం, వింటున్నాం. ముఖ్యంగా ఈబంధానికి విఘాతం పాఠశాలల్లో, కళాశాలల్లో కలుగుతోందనటంతో అతిశయోక్తిలేదు. ఎందుకంటే గతకొన్ని సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా కానీయండి, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కానివ్వండి విద్యార్థుల, ఉపాధ్యాయుల భాగోతాలు కోకొల్లలుగా వినిపించాయి, వినిపిస్తున్నాయి. గతంలో గురుశిష్యులు ఎదురుపడితే శిష్యులు గురువుల పాదాలను తాకి నమస్కరించి గురుభక్తిని ప్రదర్శించి ప్రసన్నం చేసుకుని విధేయతను ప్రదర్శించేవారు. పోటీపడి గురువుకు సేవలు చేసి ఔరా అనిపించుకోవాలని శిష్యులు పరితపించేవారు. గురువులు కూడా శిష్యులను పూర్తిగా వడబోసి శిష్యరికానికి అంగీకరించే సంస్కృతి ఉండేది. లింగభేదంలేకుంగా ఈబంధం పవిత్రంగా కొనసాగేది. ఆనాటి గురుశిష్యుల బంధం నేటికీ పవిత్రంగా కొనసాగుతున్నదనటంతో సందేహం లేదు. అయితే నేడు ఈబంధం కొన్నిసం దర్భాల్లో వికృతచేష్టలకు పరాకాష్ఠగా మారుతోంది. అందుకు ఉదాహరణగా గతంలో మండలపరిధి లోని ఆర్కతలపాఠశాలలో, ఇటీవల ధారూర్ మండలంలోని ఓపాఠశాలలో ఉపాధ్యాయుడి నిర్వాకమని చెప్పవచ్చు.అలాంటి ఉపాధ్యాయులేకాదు. కొందరు విద్యార్థుల వికృతచేష్టలు కూడా జుగుప్సాకరంగా ఉంటున్న విషయాలు విదితమే. బయటకు రాని ఎన్నో దారుణాలు పరువుప్రతిష్ఠలపేరుతో కప్పిపుచ్చుకుంటున్నవి కోకొల్లలుగానే ఉన్నాయని పలువురు భావిస్తున్నారు. ఈదురాచారాన్ని రూపుమాపాలంటే స్వీయనియంత్రణతోనే సాధ్యమని పరిశీలకులు భావిస్తున్నారు. తమసంతానం ఎంత పవిత్రంగా ఉండాలని కోరుకుంటారో ఇతరు తల్లిదండ్రులు అదేపరిస్థితిని కోరుకుంటారనే భావన కలిగి ఉన్నప్పుడు కొంత స్వీయనియంత్రణ సాధ్యమని అభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నారు. నీకు కలిగే బాధ ఇతరులకుకూడా అదేతరహాలో ఉంటుందనుకున్నప్పుడు దారుణాలు చోటుచేసుకోవని మేధావులు భావిస్తున్నారు. ఈదారుణాలకు ప్రధాన కారణం మానవత్వం నశించడచేనని మేకవన్నెపులులు నశించిప్పుడే గురుశిష్యులబంధం బలపడుతుందని అది స్వీయనియంత్రణతోనే సాధ్యమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

సంక్షేమ పథకాల అమలులో అలసత్వం వద్దు

-షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

ప్రభుత్వ సంక్షేమపథకాల అమలులో అలసత్వంవద్దని, కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పార్టీలకు అతీతంగా పనిచేస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం ఎంపిడివో కార్యాలయం సమావేశ మందిరంలో ఫరూఖ్‌నగర్ మండలానికిచెందిన 168మంది లబ్దిదారులకు రూ.1కోటి 68లక్షల 19వేల 489రూపాయల విలువగల కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. పేదకుటుంబాలకు ఈపథకం ద్వారా లబ్ది చేకూరాలని రాష్ట్రప్రభుత్వం సంక్షోభంలో కూడా నిధులను మంజూరు చేస్తుందని అన్నారు. మిగిలినవారికికూడా త్వరలోనే చెక్కులు అందజేస్తామని తెలిపారు. ప్రజలకు ఎటువంటిసమస్యలు ఉన్నా స్థానికంగా ప్రజాప్రతినిధులు, పార్టీనాయకులు అందుబాటులో ఉంటారని అన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ పార్థసారధి, డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్‌సింగ్, ఎంపీడీవో బన్సీలాల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీఖాన్, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మండలపార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, అగ్గనూరు బస్వం, మధురాపురం మాజీ ఎంపీటీసీ భార్గవ్‌కుమార్‌రెడ్డి, పుల్లారెడ్డి, అందె మోహన్, శ్రీనివాస్, జమ్మద్‌ఖాన్, జాంగారి రవి, నెహ్రూనాయక్, అధికారులు, నాయకులు, లబ్దిదారుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు అధిరోహించాలి

-సొసైటీ డైరెక్టర్ ఉప్పరి మల్లేశం

పెద్దేముల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

విద్యార్థులు కష్టపడిచదివి ఉన్నతస్థానాలను అధిరోహించాలని తట్టెపల్లి సొసైటి డైరెక్టర్ ఉప్పరి మల్లేశం ఆకాంక్షించారు. బుధవారం తన జన్మదినాన్ని పురస్కరించుకొని పెద్దేముల్ మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాల విద్యార్థులకు క్రీడాసామాగ్రిని ఆయన అందజేశారు. ఈసందర్భంగా ఉప్పరి మల్లేశం మాట్లాడుతూ విద్యార్థులు ముందుగా ఒకలక్ష్యాన్ని ఎంచుకొని ఆలక్ష్యసాధనదిశగా ముందుకుసాగాలన్నారు. మునుముందుకూడా విద్యార్థులకు తనవంతుసహాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. యువనాయకుడు రుద్రారం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ సమాజసేవకోసం మల్లేశం పరితపించి వారికి సహాయం అందించడం అభినందనీయమని అన్నారు. మల్లేశంను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు సమాజసేవకోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీపిసిసి మైనార్టీ కన్వీనర్ యండి,రియాజ్, తాండూరు మార్కెట్ కమిటి మాజీ ఉపాధ్యక్షులు జితేందర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్‌కుమార్ గుప్తా, సీనియర్ నాయకులు కోహీర్ రవిశంకర్, గోపాలక్రిష్ణ, రాజు, ఎక్బాల్, గోపాల్, డివై నర్సిములు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఆపన్న హస్తం

-క్యాన్సర్ బాధితుడికి బాసటగా నిలిచిన సదర్ శీను

నందిగామ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

ఆపదలో నేనున్నానని ఓక్యాన్సర్‌బాధితుడికి బతుకుపై భరోసా కల్పించారు. చావుకు దగ్గరై జీవచ్ఛవంలా పడి ఉన్న బాధితుడికి బాసటగా నిలిచి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. నందిగామ మండలకేంద్రానికి చెందిన మండల సదరు ఉత్సవకమిటీ అధ్యక్షుడు కేశమోని శ్రీనివాస్ యాదవ్. అనారోగ్యం బారినపడి అవస్థలుపడుతున్న నిరుపేదలపాలిట ఆపద్బాంధవునిలా మానవసేవయే మాధవసేవగా ఎంచుకొని తనదైన శైలిలో సమాజసేవలో రాణిస్తూ నిరుపేదల జీవితాల్లోవెలుగు రేఖలు పంచుతున్నారు. తాజాగా నందిగామ మండలకేంద్రానికి చెందిన దాసరి రమేష్ అనే నిరుపేద క్యాన్సర్ బారినపడి మంచంపట్టాడు. రెక్కాడితే గాని డొక్కాడలేని కటిక పేదరికంలో ఉన్న రమేష్ కుటుంబసభ్యుల దుస్థితిని తెలుసుకున్న ఆయన క్యాన్సర్ బాధితుడికి రూ.16వేలు అందజేసి అతనికుటుంబసభ్యులకు ధైర్యంచెప్పారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యంపట్ల ముందుచూపు అవసరం అన్నారు. సంపూర్ణారోగ్యం కోసం త్రాగే నీరు, తీసుకునే ఆహారం పూర్తిగా కల్తీమయమని, అందుకు ప్రతి ఒక్కరు అప్రమత్తంకావాల్సిన అవసరం ఉందని సదర్ శ్రీను చెబుతున్నారు. క్యాన్సర్ బాధితుడిని ఆదుకున్న సదర్ శ్రీనుకు రమేష్ కుటుంబసభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గుండయ్య, రామచంద్రి, చిన్న, పవన్, శివాజీ, తరుణ్, గణేష్, సాయి, జాను, శంకర్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

-ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

పెద్దేముల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణించాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ఆకాంక్షించారు. బుధవారం పెద్దేముల్ మండలం కందనెల్లిలో ఎస్‌సి కార్పొరేషన్ (ఎస్ఆర్‌డిఎస్) సహకారంతో 70మంది లబ్దిదారులకు ఉచిత కుట్టుమిషన్లు, సర్టిఫికేట్లను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పంపిణిచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ